బోనాలకు ఆలయాలు ముస్తాబు

గోల్కొండలో నేడు 7 వ బోనం పూజ

ఆషాఢ బోనాల్లో భాగంగా ఆదివారం గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో ఏడో బోనం సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం దేవాదాయశాఖ అధికారులతో కలిసి బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదివారం రోజున భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, శాకాంబరిగా అమ్మవారు దర్శనమివ్వనున్నట్లు చైర్మన్ తెలిపారు.

- మెహిదీపట్నం

బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో ఆషాఢ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సరోజ వివేక్ హాజరై ఉత్సవాలకు సంబంధించిన విశిష్టతను విద్యార్థులకు చెప్పారు.

- చిక్కడపల్లి

నాంపల్లి బజార్‌ఘాట్‌లో బంగారు ముత్యాలమ్మ ఆలయంలో బోనాలను పురస్కరించుకొని శనివారం మహిళలకు పసుపుకుంకుమ పంపిణీ చేశారు.

- తెలుగు యూనివర్సిటీ

పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన కార్వాన్‌లోని దర్బార్ మైసమ్మ ఆలయం

డీడీ కాలనీలో బోనాలు

అంబర్‌పేట : డీడీ కాలనీ హైస్కూల్‌లో శనివారం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతురాజులు, అమ్మవారి వేశాధారణలో అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సబిత బోనమెత్తుకొని అమ్మవారి బోనాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వర్‌రావు, కోఆర్డినేటర్ ఆజాద్, భవాని, నూర్జహాన్, ఏఓ మల్లికార్జున్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జూలై 27 : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు వరమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్ తాసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదవారికి వివాహాలు చేయడానికి భారం కావద్దని గత సీఎం కేసీఆర్ ఈ పథకం తీసుకొచ్చారని తెలిపారు. తాసీల్దార్ రాణాప్రతాప్ సింగ్, బీఆర్ఎస్ నాయకులు శ్యామ్‌యాదవ్, ఎం.ప్రభాకర్, రాకేశ్‌కుమార్, దామోదర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్వాన్, జూలై 27 : కార్వాన్‌లో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ అమర్ సింగ్ తెలిపారు. నేడు కార్వాన్‌లో నిర్వహించే బోనాల ఏర్పాట్లపై ఆయన ఆలయ కమిటీ ప్రతినిధులతో పర్యవేక్షించారు. 28 ఆదివారం తెల్లవారుజాము నుంచే అమ్మవారికి బోనం, పూజలు, 29 సోమవారం రంగం, గావు, బలిగంప, అదే విధంగా వివిధ బస్తీల ఆలయాల నుంచి అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు ఉంటుందని అన్నారు. అదే రోజు ఆలయ కమిటీ తరపున ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని చైర్మన్ తెలిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులు దేవర రాజేశ్వర్, కడిగె పాండయ్య, ఏ. నర్సింగ్‌రావు, డి. దుర్గావతి, ముల్లె భిక్షపతి, విద్యా సాగర్, మిత్ర క్రిష్ణ, బంగారి ప్రకాశ్ పాల్గొన్నారు.

పాతనగరంలో బోనాలు ప్రత్యేకతను సంతరించుకుంటాయి. అమ్మవారికి నగరంలోకెల్లా భారీ సైజులో తొట్టెలను సమర్పిస్తారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులు బోనం సమర్పించి తొట్టెలను దర్శించుకొని పూజలు నిర్వహిస్తారని చైర్మన్ అమర్‌సింగ్ తెలిపారు.

- కార్వాన్

బోనాల సందర్భంగా నాటుకోళ్లు అమ్ముతున్న వ్యాపారులు

నిధుల కేటాయింపుపై హర్షం

అంబర్‌పేట, జూలై 27: దేవాదాయ శాఖకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 290 కోట్లను కేటాయించడం పట్ల బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబులకు ఈ సం దర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

లంగర్‌హౌస్ డివిజన్ మార్కెట్‌లో ఉన్న బుజిలి మహంకాళి అమ్మవారికి గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం వారు పట్టువస్త్రాలు, ఒడిబియ్యం, పండ్లు సమర్పించారు. కులవృత్తుల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి నేతృత్వంలో సభ్యులు పట్టువస్త్రాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.పరమేశ్‌కు అందించారు.

- మెహిదీపట్నం

లంగర్‌హౌస్‌లో బుజిలి మహంకాళి ఘటం ఊరేగింపులో పాల్గొన్న చైర్మన్ బి.పరమేశ్, కన్వీనర్ గురజాల అరవింద్, కోశాధికారి కె.మధుసూదన్

– మెహిదీపట్నం

లంగర్‌హౌస్ బుజిలి మహంకాళి అమ్మవారికి సమర్పించిన తొట్టెలతో ఆలయ కమిటీ చైర్మన్ పరమేశ్, మాజీ కార్పొరేటర్ ఉదయ్ కుమార్, నాయకులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్

నేడే ఆషాఢ బోనాలు

సుల్తాన్‌బజార్, జూలై 27 : ఆషాఢ బోనాల వేడుకలకు అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి. గోషామహల్ నియోజకవర్గంలోని గౌలిగూడలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయం, చుడిబజార్‌లోని శ్రీ రేణుక తల్లి అమ్మవారి ఆలయం, మిత్ర క్లబ్ వెనుక భాగంలోని శ్రీ ముత్యాలమ్మ ఆలయాలతో పాటు విజయ నగర్ కాలనీలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాలు ముస్తాబయ్యాయి. ఘనంగా నిర్వహిస్తున్నట్లు చుడిబజార్ ఆలయ కమిటీ అధ్యక్షుడు వి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్ తెలిపారు.

రంగస్థల కళల శాఖ ఆధ్వర్యంలో..

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రంగస్థల కళల శాఖ ఆధ్వర్యంలో రంగస్థల కళల శాఖ మొదలి నాగభూషణ శర్మ, దేవదాసు కనకాల, శ్రీనివాసదీక్షిత్ జయంతిని పురస్కరించుకుని శనివారం లలిత కళాపీఠం అధ్యాపకులు కోట్ల హనుమంతరావు, పద్మప్రియ, కల్యాణి, ఆంతోనీ రాజ్, మల్లాది గోపాలకృష్ణ, బి.నాగిరెడ్డి, వేణుగోపాలచారి తదితరులు వర్సిటీ సమావేశమందిరంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

- తెలుగు యూనివర్సిటీ

బోనాలకు రావాలని..

యంగ్‌మెన్ అసోసియేషన్ నిర్వాహకులు లడ్డూయాదవ్ ఆధ్వర్యంలో 28, 29 తేదీల్లో చెప్పల్‌బజార్‌లో నిర్వహిస్తున్న బోనాలకు రావాలని ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఐ–పోకస్ వ్యవస్థాపకుడు వాసుదేవ శర్మ, జగన్నాథ్, టి.వి. నగేశ్, శ్రీనాథ్, పటేల్ పాల్గొన్నారు.

- కాచిగూడ

మహంకాళి బోనాలకు రావాలని కోరుతూ అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, పంజాల వెంకటేశ్‌గౌడ్, కోటం అనిల్‌కుమార్, రావుల సుధాకర్, జి.సునీల్‌గౌడ్, వై.సందీప్‌గౌడ్, రోహన్‌గౌడ్, ఎడెల్లి సాయికిరణ్ పాల్గొన్నారు.

- అంబర్‌పేట

మహంకాళి అమ్మవారి బోనాలకు రావాలని కోరుతూ హైదరాబాద్ లోక్‌సభ నుంచి పోటీ చేసిన బీజేపీ నాయకురాలు మాధవీలతను మహంకాళి అమ్మవారి దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు అచ్చిని మహేశ్, ఈ.అరేందర్, టి.వెంకటేశ్, సుధాకర్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

- అంబర్‌పేట

సంగీతంతోనే పిల్లలకు ఏకాగ్రత

సంగీత కళాభారతి అవార్డులు ప్రదానం చేసి సన్మానించిన వక్తలు

తెలుగు యూనివర్సిటీ, జూలై 27 : సంగీతంతోనే పిల్లలకు ఏకాగ్రత లభిస్తుందని వక్తలు అన్నారు. స్వరభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం గురు పూజోత్సవం నిర్వహించారు. హిందుస్థానీ వోకల్ విద్వాంసులు గీతాసుర్ దత్త, తబలా గురువు బి.వి. రమణ మూర్తి, మృదంగం గురువు బచ్చు జనార్దన్, ఫ్లూట్ గురువు కేశవ్‌దాస్, క్లాసికల్ డ్యాన్స్ గురువు వీరభద్రరావు, కర్నాటక్ సంగీత విద్వాంసులు కె. పద్మావతిలకు సంగీత కళాభారతి అవార్డులను ప్రదానం చేశారు. విద్వావేత్తలు ఎ.విజయభాస్కర్, శ్రీనివాస్ చక్రవర్తి గురువుల పాత్రపై ప్రసంగించారు. స్వరభారతి ఫౌండేషన్ ఆన్‌లైన్ మ్యూజిక్ కోర్సు పోర్టల్ వెబ్‌సైట్, పరంపర యూట్యూబ్ చానెల్‌ను ఆవిష్కరించారు. సంగీత కచేరీ నిర్వహించిన కళాకారులకు సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు గాడెపల్లి శ్రీనివాస్, డైరక్టర్ జి. సంధ్య పాల్గొన్నారు.

కూచిపూడి రంగ ప్రవేశం

నాట్య గురువు ఆచార్య అవిజిత్ దాస్ శిష్యురాలు శ్రీవర్షిణి శనివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో కూచిపూడి రంగ ప్రవేశం చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి ఎం.ఎం. పల్లవ రాజు, నాట్య గురువులు పశుమర్తి రామలింగశాస్త్రి, డా.పి.ఉమాదేవి, డా.యశోద తకోరి, అన్నారావు విచ్చేశారు. శ్రీవర్షిణి తల్లిదండ్రులు శాంతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

మాట్లాడుతున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్

సుల్తాన్‌బజార్, జూలై 27: గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. శనివారం స్టేట్ సెంట్రల్ లైబ్రరీ అప్జల్‌గంజ్‌లో 'గ్రంథాలయాల్లో ఉపాధ్యాయ అవకాశాలు, అభివృద్ధి' అంశంపై నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను నిర్వహించాలని తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ విద్యార్థులు కోరారు. యూనివర్సిటీలు, మెడికల్, ఇంజినీరింగ్, డిగ్రీ, మోడల్‌స్కూల్స్, కేజీబీవీల్లో లైబ్రరీల రిక్రూట్‌మెంట్ నిర్వహించలేదన్నారు. పౌర గ్రంథాలయాల్లో పోస్టులను నింపాలని, మౌలిక వసతులను కల్పించాలని విద్యార్థులు చైర్మన్ రియాజ్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆయన ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ సుదర్శన్ రావు, ఎన్జీ కళాశాల లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, జానయ్య పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో పొందుపరిచిన విధంగా విద్యాహక్కు చట్టాన్ని వెంటనే అమలు చేసి విద్యకు 40 శాతం నిధులు కేటాయించి, 2 లక్షల ఉద్యోగాలను భర్తీచేయాలని బహుజన ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రకుల నిరుపేద వర్గాల హక్కుల ఉద్యమ వేదిక డిమాండ్ చేసింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బహుజన శక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే విద్యా హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని అన్నారు.

- రవీంద్రభారతి

పారదర్శకంగా నిర్వహించడం హర్షణీయం

కోఠి డీఎంఈ ఆవరణలో మాట్లాడుతున్న తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు డాక్టర్ రమేశ్, డాక్టర్ ప్రవీణ్

సుల్తాన్‌బజార్, జూలై 27 : సాధారణ బదిలీలను వైద్య ఆరోగ్య శాఖలో పారదర్శకంగా నిర్వహించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆర్యోగ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లకు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు డాక్టర్ బొంగు రమేశ్, డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ లాలూప్రసాద్ రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కోఠి డీఎంఈ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్ఎంసీ ప్రకారం రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని మెడికల్ కళాశాలలో సీనియర్ ప్రొఫెసర్లు ఉండాలనే ఉద్దేశంతోనే వైద్య ఆరోగ్య శాఖలో 40 శాతానికి పైగా బదిలీలు చేపట్టిందన్నారు. బదిలీల్లో సూపర్ స్పెషాలిటీ వైద్యులు కూడా బదిలీ కావడంతో ఇబ్బందులు కలుగుతాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి విన్నవించడం జరిగిందని అన్నారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించి బదిలీల ప్రక్రియ అనంతరం వాటి గురించి ఆలోచిస్తామని తెలిపినట్లు వివరించారు. కార్యక్రమంలో టీజీడీఏ ప్రతినిధులు డాక్టర్ రంగా అజ్మీరా, వినోద్, వైద్యులు పాల్గొన్నారు.

వైద్యుల బదిలీల ప్రక్రియ సజావుగా సాగేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవడం హర్షణీయమని తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి అన్నారు. కోఠిలోని సంఘం కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖలో జరుగుతున్న బదిలీలలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ప్రభుత్వం, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇవ్వడంలో హెచ్–1 యూనియన్ కీలక భూమిక పోషించిందన్నారు.

- సుల్తాన్‌బజార్

ఎమ్మెల్యే సహకారంతో..

గోల్నాక, నింబోలిఅడ్డాలోని ఎస్సీ హాస్టల్ వద్ద రోడ్డు కుంగిపోవడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బస్తీవాసులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు ఫిర్యాదు చేయగా.. ఎమ్మెల్యే సొంత ఖర్చుతో బీఆర్ఎస్ నాయకులు పి.సంతోష్‌కుమార్ సిబ్బందితో రోడ్డును బాగుచేయించారు. ఈ కార్యక్రమంలో టి.పల్లవి, స్థానికులు పాల్గొన్నారు.

- కాచిగూడ

అవయవదానం చేసిన వారి కుటుంబీకులకు ఉద్యోగం కల్పించాలి

సుల్తాన్‌బజార్,జూలై 27: అవయవదానం చేసిన వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రోత్సాహకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగం కల్పించేందుకు కృషి చేయాలని సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్, అఖిల భారత శరీర, అవయవదాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి అన్నారు. శనివారం ఉస్మానియా మెడికల్ కళాశాలలోని అలుమ్ని అసోసియేషన్ హాల్‌లో అఖిల భారత శరీర అవయవదాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అవయవదానం చేసిన వారి మృతదేహానికి ప్రభుత్వమే అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత శరీర, అవయవదాన సంఘం తెలంగాణ అధ్యక్షురాలు డాక్టర్ కాట్రగడ్డ భారతి, ప్రధాన కార్యదర్శి జిగురు ప్రకాశ్, ఉపాధ్యక్షులు ఎం. బాలగంగాధర్, డాక్టర్ పిట్టల అంజయ్య, ఎం. పురుషోత్తం పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కాచిగూడ, : సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. తెలంగాణ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి ఉమెన్స్ కళాశాలలో శనివారం సేఫ్టీ, సెక్యూరిటీ, సైబర్ క్రైం, నార్కోటిక్, ఋతు పరిశుభ్రతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శారద హాజరై మాట్లాడుతూ.. మహిళాల భద్రతకు మహిళా కమిషన్ బాసటగా ఉంటుందని, సమస్య ఉంటే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సత్యనారాయణ రెడ్డి, నార్కోటిక్స్ విభాగం సీఐ చంద్రశేఖర్, ఆరోగ్య నిపుణులు డాక్టర్ వాసుప్రద కార్తీక్, ఋతు పరిశుభ్రత అంకాలాజిస్ట్ గీత, ఈశ్వరీబాయి, ఉమాదేవి, పద్మ, సుధాలక్ష్మి, రేవతి, శారద, సుభద్ర పాల్గొన్నారు.

తప్పతోవ పట్టించిన వారిపై చర్యతీసుకోవాలి

మాట్లాడుతున్న అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు

కాచిగూడ, జూలై 27: యాదవ సంఘానికి సంబంధం లేని వ్యక్తి నకిలీ అఖిల భారత యాదవ మహాసభకు అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం అఖిల భారత యాదవ మహాసభ జాతీయ, రాష్ట్ర ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. శనివారం కాచిగూడ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 1924 నుంచి 100 ఏండ్ల చరిత్ర గల అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సమయంలో యాదవ సంఘానికి సంబంధం లేని వ్యక్తి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ సూచనల మేరకు అధ్యక్షుడిగా నియమితులైనట్లు ప్రకటించడం యావత్ యాదవులను తప్పుతోవ పట్టించడమేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీంద్రనాథ్‌యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, ఎ.రమేశ్‌యాదవ్, ఎం.రాజేందర్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీహరియాదవ్, మహేందర్‌యాదవ్, యశ్వంత్‌యాదవ్, విజయ్‌యాదవ్ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ ..

చిక్కడపల్లి, జూలై 27: ప్రొఫెసర్ హరగోపాల్ రచించిన 'సామాజిక చలనం – ప్రజాస్వామిక ప్రతి స్పందన' పుస్తకావిష్కరణ సభ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, డాక్టర్ వనమాల, వేదిక ప్రతినిధులు కె.సి. వెంకటేశ్వర్లు, పి.స్వామి, ఎం.రాఘవాచారి పాల్గొన్నారు.